క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందిస్తున్న సుధాకర్

పాలకుర్తి: మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లి శ్రీకోదండ రామాలయం అభివృద్ధికి కన్నాలకు చెందిన గసికంటి సుధాకర్ రూ.20వేలు విరాళాన్ని గురువారం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులకు అందజేశారు. పూజారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ బహూకరణ



హెచ్‌ఎంకు ప్రొజెక్టర్ అందిస్తున్న సభ్యులు

ధర్మారం: మండలంలోని బొట్లవనపర్తి ప్రభుత్వ పాఠశాలకు గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్‌ను అందించారు. క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల అశోక్ తల్లిదండ్రులు అమృతమ్మ- చంద్రయ్య స్మారకార్థం జిల్లా గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రూ.20వేల విలువైన ప్రొజెక్టర్‌ను అందించారు. క్లబ్ సభ్యుడు భూతగడ్డల రవి జిల్లా గవర్నర్ సమక్షంలో 50 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల అశోక్, రీజనల్ చైర్‌పర్సన్ సామఎల్లారెడ్డి, ఓజన్ చైర్‌పర్సన్ తన్నీరు రాజేందర్, కార్యదర్శి ఇప్పమల్లేశం, కోశాధికారి భూమయ్య, మునీందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి కొప్పుల, ఎంపీ వెంకటేశ్

ధర్మారం: ధర్మారం సర్పంచు పుస్కూరి జితేందర్‌రావు అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని గురువారం సర్పంచ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.మార్కెట్‌కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రామారావు, మండల అధ్యక్షుడు శ్రీధర్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ఇరుముడితో శబరిమలకు..



రామగుండం: 40 రోజుల దీక్ష పూర్తిచేసుకుని శబరిమలలో మకరజ్యోతి దర్శనానికి రామగుండం నుంచి అధికసంఖ్యలో అయ్యప్పస్వాములు తరలివెళ్లారు. గురుస్వామి గోపగాని రాములుగౌడ్ నేతృత్వంలో ఇరుముడితో స్వాములు శబరిమలకు తరలివెళ్లారు.

నిత్య హోమం



హోమంలో పాల్గొన్న మహిళలు

సుల్తానాబాద్: పట్టణంలోని సాంబశివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పూజారి రమేశ్ అందించారు.

టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న యువ కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీ: టీబీజీకేఎస్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్‌ను గురువారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో సర్వేస్ మజ్దూరుగా వెళ్తున్న సింగరేణి యువ కార్మికులు ఘనంగా సన్మానించారు. పారదర్శకంగా మెరిట్ జాబితా తీయడంలో ఎంతో కృషిచేశారన్నారు. దీంతో 100 మందికి పైగా సర్వేస్‌గా అవకాశం వచ్చిందన్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. 170 మందికి గాను 100 మందికి మొదటి విడత జాబితా తీశామన్నారు. త్వరలోనే మిగిలినవారికి అవకాశం వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణిలో యువ నాయకులే ఉంటారన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. నాయకులు చంద్రయ్య శ్రీనివాస్‌రెడ్డి, సదయ్య, రాకేశ్ పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు



కమాన్‌పూర్ పాఠశాలలో..



సుల్తానాబాద్‌లో భోగి మంటలు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, టీచర్లు, తల్లిదండ్రులు

సాక్షినెట్‌వర్క్: పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు భోగి పళ్ల స్నానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు హిందూ సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి వాటిపై పువ్వులు గొబ్బెమ్మలు పెట్టి పండగ విశిష్టతను సాంప్రదాయాన్ని తెలియజేశారు. చిన్నారుల హరిదాసుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.



వేడుకల్లో పాల్గొన్న వివేకానంద పాఠశాల విద్యార్థులు



ముగ్గులు వేస్తున్న చిన్నారులు



హరిదాసుల వేషధారణలో చిన్నారులు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



నివాళి అర్పిస్తున్న శివాజీ యూత్ సభ్యులు



రామగిరిలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

కోల్‌సిటీ/కమాన్‌పూర్/రామగిరి/ధర్మారం/సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/జ్యోతినగర్/యైటింక్లయిన్ కాలనీ/ ఫెర్టిలైజర్‌సిటీ/జూలపల్లి/గోదావరిఖనిటౌన్ : రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. యువత స్వామి వివేకానందుడి ఆశయాలను కొనసాగించాలని అధి కారులు, ప్రజాప్రతినిధులు కోరారు. పార్టీ శ్రేణులు స్వీట్లుపంచిపెట్టి కళాశాలల్లో వివేకానందుడి పుస్తకాలు అందించారు.

నూతన తహసీల్దార్లకు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సభ్యులు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ముత్తారం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ వరందన్‌ను ప్రజా ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఎంపీపీ ముత్తయ్య, సర్పంచ్‌లు సంపత్‌రావు, నెత్తెట్ల మహేందర్, సతీశ్ ఉన్నారు.
జూలపల్లి: మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పద్మశ్రీని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి రంగారెడ్డి, మండలాధ్యక్షురాలు కుసుకుంట్ల రమాదేవి, వైస్ చైర్మన్ రమేశ్, ఎంపీడీవో వేణుగోపాలరావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నర్సింహయాదవ్, సంతోష్‌రావు, ఎంపీటీసీలు శ్రీనివాస్, మల్లేశం తదితరులు ఉన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే చందర్, ఏసీపీ గిరిప్రసాద్

గోదావరిఖని: సంక్రాంతి సందర్భంగా విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించింది. ఆర్జీ–1 జీఎం కార్యాలయం మైదానంలో నిర్వహించిన పోటీల్లో 500 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభకు పదను పెట్టారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఏసీపీ గిరిప్రసాద్, ఆర్జీ–1 జీఎం కె.నారాయణ నగదు బహుమతి అందించారు. పోటీల్లో ప్రథమ బహుమతి బోయిని పద్మ రూ. 50వేలు, రెవెల్లి రశ్మిత రూ.30వేలు, శనిగరపు హేమలత రూ.10వేలు అందించారు. మరో ఇద్దరికి రూ.5వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందించారు. పాల్గొన్న మహిళలందరికీ చీరతో పాటు జ్ఞాపిక అందించారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రంగా జ్యోతి, కోరుకంటి ఉజ్వల, డాక్టర్ లక్ష్మీవాణి వ్యవహరించారు.

మహిళలకు రంగవల్లుల పోటీలు

సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. దీనికి మహిళల నుంచి స్పందన లభించింది. విజేతలకు బహుమతులందించారు.



బహుమతి అందిస్తున్న కందుల సంధ్యారాణి

యైటింక్లయిన్‌కాలనీ: 18వ డివిజన్‌లో మహిళలకు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 100 మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు కాంగ్రెస్ ఇన్‌చార్జి స్వప్న బహుమతులు అందించారు.
కాల్వశ్రీరాంపూర్: సంక్రాంతి ముందస్తు వేడుకల్లో భాగంగా మండలంలోని పెగడపల్లి సరస్వతీ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించగా 9వ తరగతి విద్యార్థి శ్రావ్య వేసిన 'సేవ్ గర్ల్ చైల్డ్' సందేశాత్మక ముగ్గు ఆహుతులను ఆలోచింపజేసింది. పలువురు శ్రావ్యను అభినందించారు.

సంక్షిప్త వార్తలు

నాలుగు ఇసుక లారీలు పట్టివేత

మంథని: మండలంలోని ఎక్లాస్‌పూర్ శివారులో నాలుగు ఇసుక లారీలను పట్టుకున్నట్లు పెద్దపల్లి వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. ఇసుక క్వారీల నుంచి ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్తున్నట్లు అందిన సమాచారంతో ముత్తారం ఖమ్మంపల్లి రోడ్డు ఎక్లాస్‌పూర్ శివారులో లారీలను పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక లారీలను స్థానిక బస్‌డిపోకు తరలించామన్నారు. ఎంవీఐ శ్రీనివాస్ ఉన్నారు.

పిల్లర్లు ఏర్పాటు చేయండి

రామగుండం: గోదావరిపై వంతెన నిర్మిస్తున్న నేపథ్యంలో గోలివాడ జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యాలను పరిగణనలోకి తీసుకోవాలని సమక్క, సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ గీట్ల శంకర్‌రెడ్డి కమిటీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. జాతర పరిసరాలను ఆనుకొని 25 ఫీట్ల దూరం నుంచే వంతెన రహదారి నిర్మాణానికి డిజైన్ చేశారని, వంతెన రహదారి నిర్మాణానికి కరకట్టతో కాకుండా పిల్లర్లను ఏర్పాటు చేస్తే ఇరువైపులా రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయం తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సేవాభావంతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు కొమ్ము జగన్, వెంకటేశ్వర్‌రావు, అశోక్‌కుమార్, సంపత్‌రెడ్డి, భిక్షపతి, కొమ్ము సుధాకర్, రాజు, జైపాల్‌రెడ్డి, కొమురయ్య, లక్ష్మయ్య, స్వామి కృష్ణారెడ్డి ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుచేయాలి

కమాన్‌పూర్: ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి అన్నారు. మండలంలోని రొంపికుంటలో ఆయిల్ పామ్ సాగువిధానంతో వచ్చే లాభాలపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టిబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు.

పండక్కి ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

గోదావరిఖని: సంక్రాంతి పండగకి ఇళ్లకు తాళం వేసి సొంత ఊర్లకు వెళ్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ రమేశ్‌బాబు కోరారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో పలు విషయాలను వెల్లడించారు. ఇంటి సమీపంలో నమ్మకంగా ఉన్నవారికి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందిస్తే ఆయా ఏరియాల్లో రాత్రిళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఇంట్లో నగదు, విలువైన బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు దాచిపెట్టొద్దన్నారు. ఎవరైనా కాలనీల్లో అనుమానస్పదంగా కనిపిస్తే డయల్ 100కు లేదా గోదావరిఖని వన్‌టౌన్ సీఐ 8712656516నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ మధు, సభ్యులు

మంథని: పట్టణంలోని జెడ్పీ చైర్మన్ నివాసంలో జెడ్పీచైర్మన్ పుట్టమధు మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు జెడ్పీ చైర్మన్‌ను సన్మానించి జ్ఞాపిక అందించారు. ఫోరం అధ్యక్షుడు ఎడ్ల రవిపటేల్ ఏజీపీగా ఎన్నికై మొదటిసారిగా మంథనికి రావడంతో జెడ్పీ చైర్మన్ ఆయనను శాలువాతో సన్మానించారు. మున్నూరుకాపు డెవలప్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవిపటేల్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సాయిబాబు పటేల్, సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్ పెద్ద చెరువుకు నీటి విడుదల

కమాన్‌పూర్: మండలకేంద్రంలోని పెద్ద చెరవుకు గురువారం నీటిని విడుదల చేశారు. చెరవులో నీటిమట్టం తగ్గిపోవడంతో వరికి సాగునీరందక ఇబ్బందులు పడుతున్నామని రైతులు జెడ్పీ చైర్మన్ పుట్టమధు దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గుండారం రిజర్వాయర్‌కు వచ్చే పైపులైన్‌తో పెరపల్లి వద్ద దమ్మితో నీటిని విడుదల చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్‌లోని 30వ వార్డుకు చెందిన పుర్జానబేగంకు మంజూరైన రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ల్యాఖత్‌అలీకి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందించారు. నాయకులు ఖదీర్‌ఖాన్ వెంట ఉన్నారు.

దివ్యాంగుకులకు చెక్కులు అందజేత

జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ నుంచి మంజూరైన నాన్ బ్యాంకింగ్ స్కీం చెక్కులను 9మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందించారు. సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ కప్ క్రీడల్లో పాల్గొనాలి

నియోజకవర్గ స్థాయి కేసీఆర్‌కప్ క్రీడా పోటీల్లో యువత పాల్గొని నైపుణ్యం ప్రదర్శించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. మండల, మున్సిపల్ స్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలకు సంబంధించిన డ్రా నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పన్నపేట లయన్స్‌క్లబ్ మీటింగ్‌హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణం పనుల్లో నైపుణ్యం పెంచుకునేందుకు వీలుగా పెద్దపల్లిలో న్యాక్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో కార్మికశాఖ సహాయఅధికారి, సంఘం అధ్యక్షుడు స్వామి తదితరులున్నారు.

'కంటివెలుగు' విజయవంతం చేయాలి



జూలపల్లిలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సాయినాథ్

సుల్తానాబాద్‌రూరల్/ఎలిగేడు/జూలపల్లి/ముత్తారం/ఓదెల/పాలకుర్తి/రామగుండం/రామగిరి/కాల్వశ్రీరాంపూర్:
రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో గురువారం 'కంటివెలుగు' కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించే 'కంటివెలుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యాధికారులు కోరారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై మండల పరిషత్ సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు.

కేజీబీవీకి కుట్టుమిషన్లు అందజేత

రామగిరి: మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధి సెంటినరీకాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద సింగరేణి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రెండు కుట్టుమిషన్లు అందించారు. వీరేశ్వర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లు పంపిణీ చేసి ప్రశంసా పత్రాలు అందించారు. పాఠశాలలోని విద్యార్థులకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలోని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మంథని సీఐ సతీశ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి లక్ష్మినారాయణ, జెడ్పీటీసీ మ్యాధరవేణి శారద, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ బడికెల విజయ, ఎస్‌వో మంజుల, సింగరేణి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తక్కళ్ల రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్‌లు అందిస్తున్న సభ్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెద్దరాతుపల్లి కరుణా నిలయంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఆశ్రయం హ్యాండ్‌ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరాన్ని ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. 500 మందికి ఈసీజీ, రక్తపరీక్షలు, దంతపరీక్షలు, బీపీ, షుగర్, ఆర్థో, కంటిపరీక్షలు, మహిళలకు గైనిక్ పరీక్షలు చేసి మందులు కళ్లజోళ్లు, ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు ఓరుగంటి కొమురయ్యగౌడ్, ఎంపీటీసీ బొల్లమల్ల కౌశల్య, టీఎస్ ఫిషరీష్ రాష్ట్రశాఖ మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య, కరుణా నిలయం నిర్వాహకులు సుశీల ధనుంజయ రెడ్డిడ్ దంపతులు వైద్యులు రవితేజ, సంపత్, హెలెన్, దిలీప్‌కుమార్, మనోజ్ఞ, జయరాజ్, ఫాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఆర్జీ–1 ఏరియా ఆధ్వర్యంలో వైద్యశిబిరం

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక 12వ, డివిజన్‌లోని 150 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి/సుల్తానాబాద్: తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మోహన్ సూచించారు. సెంటినరీకాలనీలోని పోస్టాఫీస్‌లో గురువారం సిబ్బందితో పాటు ఖాతాదారులకు అవగాహన కల్పించారు. పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. తపాలా బీమా, గ్రామీణ తపాలా బీమా పథకాలతో కలిగే ప్రయోజనాలను తెలిపారు. 18 నుంచి 65ఏళ్ల మధ్య వయస్సువారు అర్హులని తపాలా బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుల్తానాబాద్ పట్టణంలోని పూసాలలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్‌ను కలసి పోస్టల్ బీమా పథకాలు ప్రచారం చేసి ఇన్సూరెన్స్ చేయించారు. పోస్టల్ అధికారులు ఇంటింటా తిరిగి పోస్టాఫీస్ పథకాలను వివరించారు.



మాట్లాడుతున్న పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మోహన్

తపాలా శాఖ యొక్క సేవలను వినియోగించుకోవాలని ఐపీవో కోరారు. కార్యక్రమంలో సబ్‌పోస్ట్ మాస్టర్ దొమ్మటి నరేంద్రచారి, సిబ్బంది వనం రవీందర్‌రావు, ఎస్‌కే.జహార్, అబ్బ శ్రీనివాస్, శిరీష్, పసునూటి శ్రీనివాస్, అనిల్, రాజ్‌కుమార్ ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఆయిల్‌పామ్ సాగు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో ఆయిల్‌పామ్ సాగు చేయడానికి సర్పంచ్ ఆకుల ఓదెలు ప్రత్యేక చొరవతీసుకుంటున్నారు. గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో మెగా పల్లెపకృతి వనం ఏర్పాటుచేశారు. మరో రెండు ఎకరాలను చదును చేయించి మొక్కలు నాటారు.